www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com


# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక :310 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 28 బుధవారం, జనవరి 2026 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 13 | Issue : 310 | Rangareddy | Editor : Yela.Purushotham | 28 Wednesday , January 2026 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


# రక్షిత కౌలు దారుల భూములు ఫ్యూచర్ సిటీకి తీసుకోవద్దు

## 30న యాచారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా
## భూములు తీసుకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తాం







- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ**
- **రక్షిత కౌలు దారుల భూముల్లో సీపీఐ(ఎం) పర్యటన**


**ఇబ్రహీంపట్నం, జనవరి 27 ( నగరనిజం ) :** రక్షిత కౌలు దారుల భూములు ఫ్యూచర్ సిటీకి తీసుకోవద్దని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం యాచారం మండలం సింగారం రెవెన్యూ పరిధిలోని తాటిపర్తి, కురుమిద్ధ, నందివనపర్తి గ్రామాల్లో రక్షిత కౌలు దారులు సాగు చేస్తున్న భూముల్లో సాగుచేస్తున్న పంటలను, భోరు బావులను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ(ఎం) నాయకులతో, రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య అధ్యక్షతన జరిగిన భూ సదస్సులో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... 4 తరాల నుండి సాగుచేస్తున్న పేద ప్రజల భూములను ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేస్తే రైతులకు అండగా ఉండి భూములను రక్షించుకుంటామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాలల్లో ఏర్పాటు చేసే క్రమంలో 100 సంవత్సరాల నుండి 1400 ఎకరాల భూమి 800 కుటుంబాలు టెనెంట్ సర్టిఫికెట్ 37ఏ ఉండి ఈ భూమినే నమ్ముకొని జీవిస్తున్న వారి భూములను సేకరించడం అంటే పేదవారి నోట్లో మట్టి కొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. బలవంతంగా భూములు లాక్కుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.యాదయ్య మాట్లాడుతూ... పరిశ్రమల పేరుతో దేవాలయ భూములు లాక్కుంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని అన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భూముల జోలికి వస్తే రైతుల పక్షాన నిలిచి పోరాటం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలంపల్లి నర్సింహ మాట్లాడుతూ... రైతులంతా ఐకమత్యంగా ఉండి పట్టాలు చేసేంత వరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. 4 గ్రామాల రైతులకు సీపీఎం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ నెల 30న యాచారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూ పట్టాల సాధన కమిటీ సభ్యులు రాములు, కుర్మిద్ద ఉప సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి మడ్డి సురేష్, సీపీఐ(ఎం) మండల నాయకులు జంగయ్య, చందూ, జంగయ్య, కృష్ణ, జంగయ్య, బుగ్గరాములు, మల్లేశ్, గణేష్, నర్సింహ, మల్లేశ్, రమేష్, సంజీవ, పాల్గొన్నారు.

# వి 99 న్యూస్ ఛానెల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**నగర నిజం న్యూస్ , జవహర్ నగర్, తేదీ: జనవరి 27:**హఠ యోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు జర్నలిస్ట్ శంకరాచారి ఆధ్వర్యంలో వి 99 న్యూస్ ఛానెల్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ను జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెల్లేపల్లి సదానంద్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కారింగుల శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఒక జర్నలిస్టుగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే మరోవైపు యోగ గురువుగా ప్రజలకు యోగ విద్య ద్వారా ఆరోగ్యాన్ని అందించడం అభినందనీయమని అన్నారు. నేటి కాలంలో యోగ సాధన ప్రతి ఒక్కరికి అవసరమని, యోగ ద్వారానే సంపూర్ణ శారీరక మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్తులో యోగ విద్యను సమాజంలో మరింతగా విస్తరించాలన్న లక్ష్యానికి ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు తమవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. అనంతరం యోగ గురువు శంకరాచారి మాట్లాడుతూ సమస్త మానవాళి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలనే సంకల్పంతో వేలాది సంవత్సరాల క్రితమే ఋషులు యోగ విద్యను అందించారన్నారు. ఈ యోగ విద్యను ప్రపంచమంతా గుర్తించి అనుసరిస్తోందని చెప్పారు. బాల్యం నుంచే యోగ జీవన విధానాన్ని పిల్లలకు అలవాటు చేస్తే మంచి ఆరోగ్యం, మంచి నడవడిక ఏర్పడుతాయని, చదువు సంధ్యలలో వారు ముందంజలో ఉంటారని వివరించారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులకు యోగ సాధన ద్వారా వందశాతం చెక్ పెట్టవచ్చని పేర్కొన్నారు. ఇంతటి గొప్ప విద్యను నిరుపేదలకు చేరువ చేయడమే తమ ఆశ్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకు అవసరమైన వసతులు కల్పించి ప్రోత్సహించాలని నాయకులను, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి, కాప్రా మండల అధ్యక్షులు మారోజు రమేష్ బాబు చారి, 28వ డివిజన్ అధ్యక్షులు బూడిద వెంకటేశ్, మాట్ల శ్రీనివాస్, హఠ యోగ ఆశ్రమ ఉపాధ్యక్షులు ఆకుల నర్సింహ, ప్రధాన కార్యదర్శి బొల్ల పద్మారావు, పాత్రికేయులు తూటి శ్రీనివాస్, ఆంకెన్ న్యూస్ ఛానెల్ సి ఈ ఓ అరుణ్ కుమార్ త్యాగి, సత్యనారాయణ పంబోజు గంగాధర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో 54 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు.

- **35,986 మంది విద్యార్థులు హాజరు... అదనపు కలెక్టర్( రెవిన్యూ ) మాధురి**




**నగర నిజం జనవరి 27** సంగారెడ్డి జిల్లా ఇంటర్ పరీక్షలు 2026 జిల్లాలో వచ్చేనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ బోర్డు షెడ్యూల్ ప్రకారం ఇంటర్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లుపూర్తీ చేయాలని అదనపు కలెక్టర్( రెవిన్యూ ) మాధురి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలు ఏర్పాట్లపై పోలీస్ ,రెవెన్యూ ,పోస్టల్ శాఖ, ఇంటర్మీడియేట్ బోర్డు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... జిల్లాలో మొత్తం 54 పరీక్షా కేంద్రా లు ఏర్పాటు చేయగా, ఈ పరీక్షలకు 35,986 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు, ఆదివారాలు కూడా కలుపుకొని, రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి 5.00 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు .ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ విభాగంలో 15,897 మంది, వొకేషనల్‌లో 1,865 మంది కలిపి మొత్తం 17,762 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.రెండో సంవత్సరంలో జనరల్‌లో 16,316 మంది, వొకేషనల్‌లో 1,908 మంది కలిపి 18,224 మంది విద్యార్థులు హాజరవుతారని, మొత్తం మీద 35,986 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నట్లు వెల్లడించారు.అన్ని పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో, ఇంటర్ బోర్డు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. సిబ్బంది, ఇన్విజిలేటర్ల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్‌టీసీ యాజమాన్యం రవాణా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తగిన మౌలిక సదుపాయాలు, పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయాలని అన్నారు .మాల్ ప్రాక్టీసులు జరగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం పర్యవేక్షణ చేస్తాయని స్పష్టం చేశారు. విద్యార్థులు హాల్‌టికెట్లతో నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరామ్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, కలెక్టరేట్ ఏ ఓ అంథోని ,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గీతంలో బిగ్ డేటా అనలిటిక్స్ పై కార్యశాల



**నగర నిజం జనవరి 27 సంగారెడ్డి;**గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఎంటెక్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల 'బిగ్ డేటా అనలిటిక్స్: ఆచరణాత్మక శిక్షణ' మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యశాలను ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ నిర్వహిస్తుండగా, నాగపూర్ ప్రభుత్వ కళాశాలలోని సీఎస్ఈ విభాగం ఆచార్యుడు డాక్టర్ కమలాకాంత్ లక్షణ్ బవాంకులే ప్రధాన వక్తగా పాల్గొంటున్నారు.హడూప్ ఉపయోగించి డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ పై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించడం దీని లక్ష్యమన్నారు. ఈ శిక్షణలో భాగంగా, ప్రాథమిక భావనలు, సిస్టమ్ రూపకల్పన, ఆచణాత్మక వ్యాయామాలపై దృష్టి సారిస్తున్నారు. ఇందులో పాల్గొనేవారు బిగ్ డేటా ప్రాసెసింగ్, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్ డిజైన్ పై సమగ్ర అవగాహన పొందుతారని తెలియజేశారు.

## డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**నగర నిజం సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం, జనవరి 27:**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్లలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.5 కోట్ల 65 లక్షల అంచనా వ్యయంతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, బల్దియా పరిధిలోని అన్ని డివిజన్ల అభివృద్ధికి తమ వంతుగా సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపడేలా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డీఈ వెంకటరమణ, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్తో పాటు ఆయా కాలనీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నోటిఫి కేషన్ విడుదల

- రేపటి నుంచే నా మినేషన్ లు

**హైదరాబాద్:** తెలంగాణలో ఎప్పుడెప్పుడా అనుకుంటున్న పురపో రుకు ఎట్టకేలకు సైరన్ మోగించింది ఎన్నికల సంఘం. రా ష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల సంఘం మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని రా ష్ట్రశీలోని 11 6 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికలకు సంబం ధించి న నోటిఫికే షన్ విడుదల చేశారు. ఎన్నికల సంఘం విడుద ల చేసిన నోటిఫికేషన్ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడత లో మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది.

# కళ, సాహిత్య, సంగీత సమన్వయంతో మెరిసిన సినీ సంగీత విభావరి మరియు సమాజ దర్పణం పుస్తకావిష్కరణ





**కుత్బుల్లాపూర్, 27 జనవరి (నగర నిజం ప్రతినిధి):**ద్యుతి సంగీత అకాడమీ, ఇషాన్ ఫౌండేషన్, విజయ్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సినీ సంగీత విభావరి మరియు సమాజ దర్పణం పుస్తకావిష్కరణ కార్యక్రమం కళాభిమానులను మంత్రముగ్ధులను చేసింది.మధ్యాహ్నం ఒకటిగంటకు ప్రారంభమైన ఈ సాంస్కృతిక వేదిక రాత్రి తొమ్మిది గంటల వరకు కళ, సాహిత్యం, నృత్యం, సంగీతం సమన్వయంగా సాగి సాంస్కృతిక పరిమళాన్ని విరజిమ్మింది. ప్రతి అంచెలోనూ భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా ఈ వేడుక నిలిచింది.75 పాటలతో సంగీత విభావరి హృదయాలను హత్తుకున్న గానోత్సవంసుమారు డెబ్బై ఐదు అద్భుతమైన సినీ గీతాలతో సాగిన ఈ విభావరి, పాత తరపు మధుర గీతాల నుండి కొత్త తరపు చైతన్య గీతాల వరకు విభిన్న శైలుల్లో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది.ప్రేక్షకులే కాకుండా ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించినవారు కూడా ఉత్సాహంగా స్పందించారు."ఇలాంటి సంగీత విభావరులు మన సంస్కృతికి ప్రాణం పోస్తాయి" అని పలువురు కళాభిమానులు అభిప్రాయపడ్డారు.కుమారి సింధుజ భరతనాట్యం నాట్యరంగంలో సృజనాత్మక మణికార్యక్రమంలో యువ కళాకారిణి కుమారి సింధుజ ప్రదర్శించిన భరతనాట్యం ప్రేక్షకులను కట్టిపడేసింది. సుమారు నలభై ఐదు నిమిషాలపాటు సాగిన ఈ ప్రదర్శనలో భావప్రకటన, తాళలయ సమన్వయం, నృత్య నైపుణ్యం అద్భుతంగా మెరిశాయి."యువ కళాకారిణిలో ఇంత పకడ్బందీ, నైపుణ్యం చూడటం గర్వకారణం" అని ప్రముఖులు పేర్కొన్నారు.సమాజ దర్పణం పుస్తకావిష్కరణ లోతైన విశ్లేషణకు అద్దంకార్యక్రమంలో మరో ముఖ్య ఘట్టంగా నిలిచింది పేరి నాగేశ్వరరావు రచించిన సమాజ దర్పణం పుస్తకావిష్కరణ.ఈ ఆవిష్కరణకు వంశీ ఆర్కే థియేటర్స్ అధినేత వంశీ రామరాజు ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,"ఇలాంటి విశ్లేషణాత్మక రచనలు సమాజాన్ని ఆలోచింపజేస్తాయి, మార్పుకు దారి తీస్తాయి" అని పేర్కొన్నాడు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు ఈ సాంస్కృతిక కార్యక్రమానికి పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు: సింహపురి శ్రీరామమూర్తి నంది పురస్కార గ్రహీత, రచయిత, ఈనాడు అంతర్యామి కాలమిష్ట,కళా జనార్ధన మూర్తి గానసభ అధ్యక్షుడు, శ్రీహరి శ్రీనివాస్ రచయిత, న్యూఇండియా సంస్థ పూర్వ ఛానల్ నిర్వాహకుడు, పేరి కామేశ్వరరావు పూర్వ సహాయ ప్రధాన నిర్వాహకుడు, సిండికేట్ బ్యాంకు, కేచిహెచ్ ఏవీఎస్ మూర్తి రచయిత, లెక్కల నిపుణుడు, కర్ర శ్రీరామమూర్తి పూర్వ నిర్వాహకుడు, ఆంధ్రా బ్యాంకు, పుస్తక విశేషాలు సమాజానికి అద్దం పట్టిన రచన, సమాజ దర్పణం పుస్తకంలో రాజకీయ, ఆర్థిక, విద్య, వైద్య, వివాహ వ్యవస్థ, ఉద్యోగాలు, సినిమా, సేవా రంగాల వంటి అనేక అంశాలను రచయిత లోతుగా విశ్లేషించాడు, "మన చుట్టూ జరుగుతున్న అంశాలను అంతర్దృష్టితో వివరించిన రచయితకు అభినందనలు" అని వక్తలు పేర్కొన్నారు."ఇలాంటి పుస్తకాలు సమాజానికి మార్గదర్శకాలు కావాలి" అని మరో వక్త అభిప్రాయపడ్డాడు, ఈ పుస్తకం ప్రముఖ గ్రంథాలయాల్లో లభిస్తుంది. ధర నూట యాభై రూపాయలు మాత్రమే, ఘన ముగింపు వందన సమర్పణతో సాంస్కృతిక వేదిక ముగింపు కళ, సాహిత్యం, సంగీతం సమన్వయంగా సాగిన ఈ సాంస్కృతిక వేడుక వందన సమర్పణతో ఘనంగా ముగిసింది, ప్రేక్షకులు నిర్వాహకులను అభినందిస్తూ, "ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తినిస్తాయి, యువతలో సాంస్కృతిక చైతన్యం పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు. కళ, సాహిత్యం, నృత్యం, సంగీతం సమన్వయంగా వెలిగిన ఈ వేడుక కళాసంస్కృతికి కొత్త కాంతిని ప్రసరించింది.

## 5-డే బ్యాంకింగ్ విధానం అమలు చేయాలని దేశవ్యాప్తంగా బ్యాంక్ ఉద్యోగుల సమ్మె




**మెదక్ బ్యూరో: నగర నిజం : తూప్రాన్:** దేశవ్యాప్తంగా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు 5 రోజుల బ్యాంకింగ్ విధానం అమలు చేయాలనే ప్రధాన డిమాండ్తో ఈ రోజు నిర్వహించిన సమ్మెలో 8 లక్షలకుపైగా బ్యాంక్ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమ్మె కారణంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో లావాదేవీలు స్థంభించాయి. గత కొన్ని సంవత్సరాలుగా బ్యాంకింగ్ రంగంలో పని ఒత్తిడి తీవ్ర స్థాయికి చేరుకుందని బ్యాంక్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది కొరత, పెరిగిన పని గంటలు, టార్గెట్ ఆధారిత ఒత్తిడి, డిజిటల్ సేవల విస్తరణ వల్ల నిరంతర పని భారంతో ఉద్యోగులు తీవ్రమైన మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతున్నారని యూనియన్లు పేర్కొన్నాయి. ఈ పరిస్థితుల్లో వారం లో రెండు రోజులు విశ్రాంతి కలిగిన 5-డే బ్యాంకింగ్ విధానం ఉద్యోగుల విలాసం కాదని, అది వారి ఆరోగ్యం, సామర్థ్యం మరియు ఉత్పాదకతకు అత్యవసర అవసరమని ఖఖీదీఖ నేతలు స్పష్టం చేశారు. రెండు రోజుల విశ్రాంతి వల్ల ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా రిఫ్రెష్ అయి, మరింత నిబద్ధతతో పని చేయగలుగుతారని తెలిపారు. దీని ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం కూడా సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ శాఖలు, ఐటీ రంగం, ఇన్సూరెన్స్ వంటి అనేక రంగాల్లో ఇప్పటికే 5 రోజుల పని విధానం అమల్లో ఉండగా, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే బ్యాంకింగ్ రంగంలో మాత్రం దీనిని అమలు చేయకపోవడం తీవ్ర అన్యాయమని యూనియన్లు విమర్శించాయి.

# రాయసముద్రం చెరువు సుందరీకరణకు అడ్డంకులు సహించబోం

- అడ్డుకుంటే ఎంతటి వారైనా హైడ్రా కేసులు తప్పవు : కమిషనర్ రంగనాథ్



నగర నిజం జనవరి 27 సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు సుందరీకరణ పనులను బీహెచ్ఈఎల్ యాజమాన్యం అడ్డుకుంటోందని అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల కోసం ఇప్పటికే మూడుసార్లు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చెరువు కబ్జాకు గురవుతుందనే కారణాన్ని చూపుతూ బీహెచ్ఈఎల్ యాజమాన్యం పనులకు అడ్డుపడుతోందని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, చెరువు ప్రజలకు సంబంధించినదని, ఏ ఒక్క సంస్థకు లేదా వ్యక్తికి చెందినది కాదని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టిన సుందరీకరణ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయరాదని బీహెచ్ఈఎల్ యాజమాన్యానికి సూచించారు.అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టిస్తే ఎంతటి వారైనా సరే హైడ్రా చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. చెరువుల పరిరక్షణ, అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని, ప్రజల కోసం చేపట్టిన పనులు తప్పకుండా పూర్తి చేస్తామని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.



## మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలి
- నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.



మెదక్ బ్యూరో : నగర నిజం: మంగళవారం తూప్రాన్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కొరకు మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో, తాహసిల్దార్ ,మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలన్నారు.నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలనీ,జిల్లా లో మున్సిపల్ ఎన్నికల ఓటర్ లిస్ట్ పూర్తి అయిందని,తూప్రాన్ లో 16 వార్డు లకు గాను ,32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ,జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కోసం డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్,కౌంటింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామన్నారు.జిల్లా వ్యాప్తంగా 150 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా కలెక్టర్ కార్యాలయం నుంచి పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు. ఈ మున్సిపల్ ఎన్నికల యొక్క నియమ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.మున్సిపాలిటీ ఎన్నికలలో కీలకమైన అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు కలిసి 15 0 పోలింగ్ కేంద్రాలు, 75 వార్డులు ఉన్నాయన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. నామినేషన్ పక్రియ నుంచి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండి ,ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్ ,సిబ్బంది పాల్గొన్నారు.



# కొత్వాల్ గూడ వద్ద ఉద్రిక్తతకు దారితీసిన భూ సర్వే





- **తమకు నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో బలవంతంగా భూములు సర్వే చేస్తున్నారని ఆగ్రహించిన రైతులు**
- **సర్వే పనులను అడ్డుకొని అధికారులతో వాగ్వాదం**
- **అందరి సమ్మతితో భూములను సర్వే చేయాలని రైతుల డిమాండ్**
- **రైతుల తిరుగుబాటుతో సర్వే పనులను నిలిపివేసి వెనుతిరిగిన అధికారులు**

**రాజేంద్రనగర్, జనవరి 27 (నగరనిజం ప్రతినిధి):** గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కొత్వాల్ గూడ వద్ద వ్యవసాయ భూముల సర్వే ఉద్రిక్తతకు దారితీసింది. పరిసర ప్రాంతంలోని తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఒకరికి అనుకూలంగా భూములను ఏ విధంగా సర్వే చేస్తారు అని రైతులు అధికారులపై తిరగబడ్డారు. సర్వే పనులను అడ్డుకొని అధికారులతో వాగ్వాదానికి దిగారు. మంత్రులు, సీఎం ఓ కార్యాలయం నుంచి ఒత్తిడి తో అధికారులు ఒకరికి అనుకూలంగా భూముల సర్వే చేస్తున్నారని వారు అధికారులను నిలదీశారు. రైతులు తిరగబడడంతో చేసేది లేక రెవెన్యూ అధికారులు సర్వే పనులను నిలిపివేసి వెనుతిరిగి వెళ్లిపోయారు. ఈ ఘటన కొత్వాల్ గూడ పరిధి లోని హిమాయత్ సాగర్ వద్ద మంగళవారం నాడు చోటుచేసుకుంది. ప్రత్యర్థి వర్గం రైతులు భరత్ రెడ్డి తదితర రైతుల కథనం ప్రకారం భూముల సర్వే గొడవ కు సంబంధించి వివరాలు.....పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ పరిధిలోని సర్వే నంబర్లు 450,46 లోని వ్యవసాయ భూముల సరిహద్దులకు సంబంధించి అటు వెంకటరెడ్డి ఇటు సమ్మిరెడ్డి సత్యా రెడ్డి కుటుంబాల మధ్యన గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సర్వే నంబర్లు 450,460 లోని రైతుల వ్యవసాయ భూములకు సంబంధించి సరిహద్దులు నిర్ణయించడానికి ఇరువర్గాలు సర్వే కోసం అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే రెవెన్యూ అధికారులు తమను పట్టించుకోకుండా తమ ప్రత్యర్థి వర్గీయులకు కొమ్ముకాస్తున్నారని భరత్ రెడ్డి అనే రైతు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్ 460 లో దాదాపు రెండు ఎకరాల భూమి తమ పూర్వీకుల నుండి సంక్రమించిందని ఆయన వివరించారు. అయితే తమ భూమి చుట్టూ నిర్మించుకున్న ప్రహరీ గోడను నిర్మించుకోగా వెంకట్ రెడ్డి కి సంబంధించిన కొందరు తమ భూమి లోకి ప్రవేశించి ప్రహరీ గోడ (ఫ్రీ కాస్ట్ వాల్) ను ధ్వంసం చేశారని, దీనివల్ల తమకు 7 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు భరత్ రెడ్డి మీడియా ముందు వాపోయారు. అయితే ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో రెవెన్యూ అధికారులు వెంకటరెడ్డి అనే రైతు కుటుంబానికి కొమ్ముకాస్తూ ఇరుగుపొరుగు రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఏకపక్షంగా భూముల సర్వే చేస్తున్నారని భరత్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం కొత్వాల్ గూడ గ్రామంలో మల్లన్న జాతర కొనసాగుతున్న నేపథ్యంలో ఇరుగుపొరుగు భూములకు సంబంధించిన రైతులు జాతర ఉత్సవాల్లో బిజీగా ఉన్నారని, ఇదే అదనుగా చూసుకొని ప్రత్యర్థి వెంకట్ రెడ్డి వర్గీయులు ప్రభుత్వ పెద్దలతో రెవెన్యూ అధికారులతో పాటు పోలీసులపై ఒత్తిడి తెచ్చి దౌర్జన్యంగా సర్వే చేస్తున్నారని ఆగ్రహించారు. వివాదాస్పద భూముల సర్వేకు సంబంధించి వివాదం కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులకు కొమ్ముకాస్తూ సర్వే చేస్తున్నారని భరత్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం నాడు సర్వేయర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్వాల్ గూడ వివాదాస్పద భూముల వద్దకు చేరుకున్న రెవెన్యూ యంత్రాంగం... భూముల సర్వే చేస్తుండగా భరత్ రెడ్డి తో పాటు స్థానిక రైతులు అడ్డుకున్నారు. అందరి సమ్మతితో భూములను సర్వే చేయాలి తప్ప ఒకరికి అనుకూలంగా ఏ విధంగా సర్వే చేస్తారని వారు అధికారులతో వాగ్వాదానికి దిగారు. భూముల సర్వేకు తాము వ్యతిరేకం కాదని, అందరికీ నోటీసులు ఇచ్చి అందరి అంగీకారంతో భూముల సర్వే చేయాలి తప్ప కేవలం ఒక్కరి కోసం ఏ విధంగా సర్వే చేస్తారని భరత్ రెడ్డి ప్రశ్నించారు. మరో తేదీని నిర్ణయించి అందరి అంగీకారంతో భూములను సర్వే చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని భరత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రైతుల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురు కావడంతో రెవెన్యూ అధికారులు చేసేది లేక సర్వే పనులను నిలిపివేసి వెనుతిరిగి వెళ్ళిపోయారు వెళ్లిపోయారు.







## గణతంత్ర దినోత్సవం సందర్భంగా తూప్రాన్ సీఐ రంగా కృష్ణకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం

**మెదక్ బ్యూరో : నగర నిజం:** మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ పనితీరుకు గుర్తింపుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా సీఐ రంగా కృష్ణ ఈ ప్రశంస పత్రాన్ని స్వీకరించారు. తూప్రాన్ సర్కిల్ పరిధిలోని తూప్రాన్, మనోహరాబాద్, వెల్దుర్తి, శివ్వంపేట పోలీస్ స్టేషన్‌లలో జరిగిన నేరాలను వేగంగా ఛేదించి, నిందితులను వెంటనే పట్టుకుని నేరం రుజువు అయ్యేలా చర్యలు తీసుకోవడంలో సీఐ రంగా కృష్ణ విశేష ప్రతిభ కనబరిచినందుకు ఈ గౌరవం లభించింది.



## తాండూర్ మున్సిపల్ చైర్మన్ పీఠన్ని జనసేన పార్టీదే...!!!!

- **తాండూర్ జనసేన నాయకులు ఆకుల రవీందర్**




**నగర నిజం తాండూర్ ప్రతినిధి జనవరి 27:::** రానున్న తాండూర్ మున్సిపల్ ఎన్నికలలో జనసేన పార్టీ తరుపున 36వార్డులలో అభ్యర్థులు భరిలో ఉంటారని జనసేన నాయకులు ఆకుల రవీందర్ స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని మంతటి పాండయ్య ఫంక్షన్ హల్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 36 వార్డులలో బరిలో ఉండేందుకు ఆశవహులు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. తాండూర్ మున్సిపల్ చైర్మన్ పీఠన్ని జనసేన పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలలో జనసేన పార్టీ తరుపున కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటామని వివరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జనసేన పార్టీలో చేరారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు కల్వ బాను ప్రకాష్, శశిధర్,. అమ్రేస్, మ్యాతారి వెంకట్, ఉదయ్ రెడ్డి, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్-65పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

- **డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు విస్తృత ప్రచారం**




**నగర నిజం సంగారెడ్డి, జనవరి 27:** జాతీయ రహదారి మాస ఉత్సవం లో భాగంగా డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ (ఖుూా) ఆధ్వర్యంలో జాతీయ రహదారి65 పై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసంరోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ఆవశ్యకత గురించి వాహనదారులకు వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాహనదారులకు అభినందనగా ఫ్లయర్లు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు మరియు ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో-రిఫ్లెక్టివ్ టేప్‌ను అమర్చారు. ఇది ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ మరియు ఎక్సైజ్ డిపార్టుమెంటు పాల్గొని, రోడ్డు భద్రతపై విలువైన సూచనలు అందించారు. డిటిపిఎల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షితంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని డీటీపీఎల్ ప్రతినిధులు తెలిపారు.

# కొత్వాల్ గూడ భూముల సర్వేలో ఎవరి ఒత్తిడి లేదు

- **సర్వేయర్ శ్రీనివాస్**
- **అధికారుల సూచన మేరకే సర్వే చేస్తున్నట్లు ప్రకటన**
- **అందరి అంగీకారంతో సర్వే చేపడతామని స్పష్టం చేసిన శ్రీనివాస్**




**రాజేంద్రనగర్, జనవరి 27 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ పరిధిలోని కొత్వాల్ గూడ వద్ద వివాదాస్పద భూముల సర్వే విషయంలో ఎవరి ఒత్తిడి లేదని శంషాబాద్ సర్వేయర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకే శాంతి భద్రతల సమస్యను పరిష్కరించడానికి భూ ముల సర్వే చేపట్టినట్లు ఆయన వెల్లడిం చారు. మరోవైపు రైతులు అందరి అంగీకా రం మేరకు మరో తేదీని నిర్ణయించి భూ ముల సర్వే చేపడతామని సర్వేర్ శ్రీనివాస్ ప్రకటించారు. శంషాబాద్ సర్కిల్ పరిధిలో ని కొత్వాల్ గూడ వద్ద సర్వే నంబర్లు 450,460 లోని భూముల సర్వేకు సంబంధించి వివాదం నేపథ్యంలో మంగళవారం నాడు సర్వేయర్ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో ఏకపక్షంగా భూములను సర్వే చేస్తున్నారని కొందరు రైతులు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. భూముల హద్దులకు సంబంధించి సమస్య ఉత్పన్నం కావడం, శాంతిభద్రతల సమస్య తలెత్తిన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశం మేరకు భూముల సర్వే చేపట్టడా నికి ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. వెంకట్ రెడ్డి అనే రైతు కుటుంబం భూము ల సర్వే కోసం దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో అధికారుల సూచన మేరకు మంగళవారం నాడు భూముల సర్వే చేయడానికి కొత్వాల్ గూడ గ్రామానికి వచ్చినట్లు ఆయన వివరించారు. ఇరుగుపొ రుగు రైతులకు నోటీసులు జారీ చేసినప్పటికీ రైతులు నోటీసులు తీసుకోవ డానికి అంగీకరించలేదన్నారు. భూముల సర్వేకు సంబంధించి ఇరు వర్గాలు దరఖా స్తు చేసుకున్న నేపథ్యంలో ఇద్దరి దరఖాస్తు లను పరిగణలోకి తీసుకొని ఇరుగుపొరుగు రైతులకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. అయితే రైతులు నోటీసులు తీసుకోవడానికి నిరాకరించారని శ్రీనివాస్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో భూముల సర్వేకు సంబంధించి ఇరుగు పొరుగు భూములకు సంబంధించిన రైతుల నుండి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ప్రస్తుతాని కి సర్వే పనులను నిలిపివేస్తున్నట్లు సర్వేయర్ శ్రీనివాస్ ప్రకటించారు. అయితే అందరి అంగీకారం మేరకు మరో తేదీని నిర్ణయించి వివాదాస్పద భూముల సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తామని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## అందరి ఆమోదంతో భూముల సర్వే చేపట్టాలి

- **మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్**
- **కొత్వాల్ గూడ లో భూముల గొడవలకు తావు ఇవ్వ వద్దని సూచన**

**రాజేంద్రనగర్, జనవరి 27 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ పరిధిలోని కొత్వాల్ గూడ లో అందరూ కలిసిమెలిసి ఉంటారని, అలాంటి చోట భూతగాధాలు సృష్టించరాదని స్థానిక మాజీ కౌన్సిలర్ పగడాల శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రైతులు అందరి ఆమోదంతో భూముల సర్వే చేపట్టి ఎవరి భూములు వాళ్లకు అప్పగిస్తే బాగుంటుందని ఆయన రెవెన్యూ అధికారులకు సూచించారు. మంగళవారం నాడు కొత్వాల్ గూడ వద్ద సర్వే నంబర్లు 450,460 లోని వ్యవసాయ భూముల సరిహద్దుల సర్వేకు సంబంధించి వివాదం నెలకొన్న నేపథ్యంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ వివాదాస్పద భూములను సందర్శించారు. ఈ సందర్భంగా




మీడియాతో మాట్లాడిన శ్రీనివాస్ గౌడ్.... కొత్వాల్ గూడ వద్ద వ్యవసాయ భూములకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి వివాదాలు లేకుండా అందరూ కలిసి ఉన్నారని చెప్పారు. అయితే సర్వే నెంబర్లు 450, 460 లోని వివాదాస్పద భూములకు సంబంధించి ఇరుగుపొరుగు రైతులకు నోటీసులు ఇచ్చి అందరి అంగీకారంతో వ్యవసాయ భూముల సర్వే చేపట్టాలని పగడాల శ్రీనివాస్ గౌడ్ రెవెన్యూ అధికారులకు సూచించారు. భూముల సర్వేకు రైతులంతా సుముఖంగానే ఉన్నారని, అయితే మల్లన్న జాతర నేపథ్యంలో ఇరుగుపొరుగు రైతులతోపాటు గ్రామస్తులంతా జాతర ఉత్సవాలలో బిజీగా ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆదరాబాదరాగా అన్నట్లుగా కాకుండా మరో తేదీని నిర్ణయించి అందరి అంగీకారంతో భూముల సర్వే చేపడితే బాగుంటుందని పగడాల శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఇరుగుపొరుగు రైతులతోపాటు గ్రామస్తుల అభిప్రాయాన్ని గౌరవించాలని ఆయన రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.





నగరనిజం

28 బుధవారం, జనవరి 2026

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు

**ఇబ్రహీంపట్నం, జనవరి 27 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో వికసిత్ భారత్-2047 డిజిటల్ ఇండియా పరివర్తన మరియు సాధికారిత వైపు ఒక చొరవ అనే అంశంపై ఈ నెల 28 మరియు 29 తేదీలలో రెండు రోజులపాటు జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక, మరియు సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎస్.రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సదస్సులో దేశంలోని వివిధ యూనివర్సిటీల నుండి నిష్ణాతులైన అధ్యాపకులు, ఆచార్యులు మరియు పరిశోధక విద్యార్థులు హాజరై తమ తమ పరిశోధన పత్రాలను సమర్పిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి, గౌరవ అతిథులుగా ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధాకర్ రెడ్డి, కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్.రాజేంద్ర సింగ్, ప్రొఫెసర్ బాలభాస్కర్, కళాశాల విద్యాశాఖ అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ బి.రాజేంద్రప్రసాద్ ప్రత్యేక ఆహ్వానితులుగా, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్ హాజరవుతారని తెలిపారు. ఈ సదస్సులో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎల్.సి.మల్లయ్య కీలక ఉపన్యాసం చేయనున్నారు

## రాయపోల్ గ్రామాభివృద్ధే తమ లక్ష్యం

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్




**ఇబ్రహీంపట్నం, జనవరి 27 ( నగరనిజం ) :** రాయపోల్ గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రూ.20 లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు వెచ్చించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు తిరుమలేశ్, నర్సింహ, శ్రీశైలం, రాకేష్ గౌడ్, కోశాధికారి శివశంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్, ఆనంద్, మల్లేశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### జవహర్ నగర్ డివిజన్ ఏసిపిగా ఎస్ చక్రపాణి బాధ్యతలు స్వీకరణ



**నగర నిజం న్యూస్ , జవహర్ నగర్, తేదీ: జనవరి 27:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని జవహర్ నగర్ కమిషనరరేట్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన జవహర్ నగర్ డివిజన్ కు ఏసిపిగా ఎస్ చక్రపాణి సోమవారం మధ్యాహ్నం 3.గంటలకు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, శాంతిభద్రతల పరిస్థితిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి ఎస్ చక్రపాణి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని, నేరాల నియంత్రణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో పని చేస్తామని, పోలీస్ పబ్లిక్ సమన్వయం మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ లో సమర్థవంతమైన వ్యవస్థను అమలు చేస్తామని, యువతను నేరాల వైపు వెళ్లకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. డివిజన్ ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి శాంతియుత వాతావరణాన్ని కొనసాగించాలని ఆయన కోరారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం దిశా నిర్దేశం

- మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**నగర నిజం సంగారెడ్డి, జనవరి 27:-** రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సజావుగా సాగాలంటే ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు అన్నింటినీ తూచా తప్పకుండా పాటించాలన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్‌లకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లాలో 11 మున్సిపాలిటీలలోని 256 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలు సిద్ధం చేశామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. నోడల్ అధికారులు తమ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.నామినేషన్ సెంటర్లలోని అన్ని గదులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. నోటిఫికేషన్ వెలువడినందున వెంటనే ఎంసీసీని అమలు చేయాలని ఆదేశించారు.ఎన్నికల సందర్భంగా సీజర్లు, రోజువారి నివేదికలు తదితర అంశాల్లో పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, జోనల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, అడిషనల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులు, ఎన్నికల విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖో-ఖో క్రీడాకారిణి, అక్షర స్కూల్ విద్యార్థిని శ్రీలక్ష్మికి ఘన సన్మానం



**నగర నిజం తాండూర్ ప్రతినిధి జనవరి 27:::** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, తాండూర్ పట్టణంలోని అక్షర హై స్కూల్‌కు చెందిన విద్యార్థిని శ్రీలక్ష్మి జాతీయ స్థాయి ఖో-ఖో అండర్14 పోటీలలో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించి ప్రతిభ కనబరిచారు .జాతీయస్థాయిలో రాణించిన సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన గణ తంత్ర వేడుకల్లో శ్రీలక్ష్మిని, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..చిన్న వయసులోనే జాతీయ స్థాయికి చేరుకోవడం ఎంతో గర్వకారణమని, ఆమె విజయం పాఠశాలకే కాకుండా తాండూరు ప్రాంతానికి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకువచ్చిందనిఅన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, నిరంతర సాధన, క్రమశిక్షణతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అదేవిదంగా అక్షర స్కూల్ లో..పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు.భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందిస్తూ, చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్న అక్షర స్కూల్ యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఇలాంటి విజయాలు విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ కృష్ణ, యాజమాన్యం, యూనస్, ప్రవీణ్ కుమార్, రవీందర్ రెడ్డి, శోభారాణి, శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### దక్షిణభారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ స్థానం సాధించిన ఉపాధ్యాయుని అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**రాయికల్ జనవరి 27 (నగర నిజం)** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 23 వరకు నిర్వహించిన దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల కుమ్మరి పెల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కడకుంట్ల అభయ్ రాజ్ తయారుచేసిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధనోపకరణాల విభాగంలో ప్రదర్శనకు ద్వితీయ బహుమతి లభించింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యా ప్రసాద్ అభయ్ రాజును అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిన్ పెల్లి ఆనంద్ రావు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు పొన్నం రమేష్ రాయికల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంతడుపుల గంగరాజం రాపర్తి నరసయ్య జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు.

## వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

- చైర్మన్ తో కలిసి ఆలయ పరిసరాలు పరిశీలించిన కేఎల్ఆర్



**మహేశ్వరం,జనవరి 27 (నగరనిజం) :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్ తో కలిసి ఆలయ పరిసరాలను తిరిగి ప్రభుత్వం తరపున పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎస్.డి.ఎఫ్ దేవదాయ ధర్మాదాయ శాఖ నుంచి నిధులు కేఎల్ఆర్ సహకారంతో వచ్చాయని ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్ తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆలయ కమిటీని ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో ఉండే అయ్యప్ప భక్తులకు కొత్త సన్నిధానం కట్టుకునేందుకు సహకరిస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు పక్కనే ఉన్న అక్కన్న మాదన్న గడికోట ప్రాంగణాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కేఎల్ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, వత్తుల రఘుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు బంగరిగల్ల లాజర్, పాల్గొన్నారు.



# NH-65పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

- డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు విస్తృత ప్రచారం




**సంగారెడ్డి, జనవరి 27:** జాతీయ రహదారి మాస ఉత్సవం లో భాగంగా డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ (ఖూా) ఆధ్వర్యంలో జాతీయ రహదారి65 పై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసంరోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ఆవశ్యకత గురించి వాహనదారులకు వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాహనదారులకు అభినందనగా ఫ్లయర్లు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు మరియు ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో-రిఫ్లెక్టివ్ టేప్‌ను అమర్చారు. ఇది ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ మరియు ఎకసైజ్ డిపార్టుమెంటు పాల్గొని, రోడ్డు భద్రతపై విలువైన సూచనలు అందించారు. DTPL సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షితంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలిచింది.రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని డీటీపీల్ ప్రతినిధులు తెలిపారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE